మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :26 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 01-07-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




### చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్

## కొత్త కూటమి..?

ఇండియా కీలక సభ్యుడిగా ఉన్న దక్షిణాసియా ప్రాంతీయ సహకార సంఘం (%బాూాూా=జ%) స్థానంలో కొత్త ప్రాంతీయ సంస్థను సృష్టించే ప్రతిపాదనపై పాకిస్తాన్, చైనా, బంగ్లాదేశ్ పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రాంతీయ సమైక్యత, కనెక్టివిటీని పెంచే లక్ష్యంతో కొత్త వేదికను ఏర్పాటు చేయడానికి పాకిస్తాన్, చైనా రెండు దేశాలు చర్చలను వేగవంతం చేస్తున్నాయని దౌత్య వర్గాలను ఉటంకిస్తూ పాకిస్తాన్ ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది. కున్మింగ్ సమావేశం.. జూన్ 19న కున్మింగ్‌లో జరిగిన సమావేశంలో ఈ ఆలోచన మరింత రూపుదిద్దుకుంది. ఈ సమావేశంలో బంగ్లాదేశ్‌తో పాటు పాకిస్తాన్, చైనా పాల్గొన్నాయి. నివేదికల ప్రకారం.. కున్మింగ్ చర్చలు కొత్త ప్రాంతీయ కూటమిని నిర్మించడానికి చైనా, పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాల కొనసాగింపు. ఇటీవలి సంవత్సరాలలో సార్క్ పెద్దగా ప్రభావం చూపని ప్రాంతాలైన ఆర్థిక సంబంధాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రాంతీయ సమన్వయాన్ని చురుకుగా ప్రోత్సహించగల నిర్మాణాన్ని సృష్టించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. ఈ నూతన కూటమిలో చేరడానికి ఆహ్వానాలు శ్రీలంక, మాల్దీవులు, ఆఫ్ఘనిస్తాన్ వంటి ఇతర మాజీ సార్క్ సభ్య దేశాలకు కూడా అందే అవకాశం ఉందని ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ నివేదించింది. మే నెలలో చైనా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య జరిగిన ఇలాంటి త్రైపాక్షిక సమావేశం తర్వాత కున్మింగ్ సమావేశం జరిగింది. ఆ సమావేశం చైనా-పాకిస్తాన్ ఆర్థిక కారిడార్

2 లో




### ముగియనున్న గడువు

## కాళేశ్వరం ఫైళ్లు మాయం

హైదరాబాద్, జూన్ 30: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. లక్షల కోట్లు వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతోంది. అయితే ఈ కమిషన్ విచారణ గడువు సైతం మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన పలు డాక్యుమెంట్లు మాయమైనట్లు తెలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ వివరాలు ఇచ్చేందుకు తమకు మరి కొంత సమయం ఇవ్వాలని ఉన్నతాధికారులను ఇరిగేషన్ అధికారులు కోరినట్లు సమాచారం. జలసౌధలో కాళేశ్వరం ప్రాజెక్టు సంబంధించిన వివరాలు ఏవీ లేనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పరిధిలో పని చేసిన ఈఎన్‌సీల నుంచి వివరాలు సేకరించేందుకు తమకు సమయం పడుతుందని ఉన్నతాధికారులకు ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి.. కేబినెట్‌లో జరిగిన చర్చపై రికార్డులను ఆర్థిక శాఖ, సాధారణ పరిపాలన శాఖ ఉన్నతాధికారులు వెలికి తీసినట్లు సమాచారం. అయితే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు ఫిజికల్ డాక్యుమెంట్లను ఇవ్వాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. ఇక ఈ ప్రాజెక్ట్ విచారణలో ఫైళ్లు సమర్పించేందుకు సోమవారం.. అంటే జూన్ 30వ తేదీతో గడువు ముగియనుందన్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్షల కోట్ల రూపాయిలతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించారు. కానీ 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు ఈ ప్రాజెక్ట్‌లోని పలు ఫిల్లర్లు కృంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిని కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై కమిషన్ వేసి విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం.. జరిగిన అవకతవకలపై విచారణకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ విచారణ చేపట్టి.. అధికారులు, సిబ్బందిని విచారించింది. అలాగే బీఆర్ఎస్ చీఫ్ , మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించింది. ఈ కమిషన్ గడువు మరికొద్ది రోజుల్లో ముగియనుంది. అలాంటి వేళ.. జలసౌధలోని ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన కీలక ఫైళ్లు మాయం కావడం పట్ల సర్వత్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### పాశ మైలారం పారిశ్రామికవాడలో రియాక్టర్ పేలుడు..

## 100మీటర్లు ఎగిరిపడ్డ కార్మికులు



2 లో

## రాజాసింగ్‌పై అగ్ర నాయకత్వం సీరియస్



హైదరాబాద్, జూన్ 30: బీజేపీకి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యవహారశైలిపై ఆ పార్టీ అగ్ర నాయకత్వం సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామాను ఆమోదించడం లేదా పార్టీ నుంచి సస్పెండ్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఎమ్మెల్యే రాజాసింగ్.. తాను పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయించారు. అందుకు ప్రెస్ మీట్ పెట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఆ క్రమంలో విషయాన్ని వెంటనే పార్టీ అగ్రనాయకత్వానికి పార్టీలోని నేతలు తెలిపారు. దీంతో బీజేపీ కీలక నేతలు సునీల్ బన్సాల్, అభయ్ పాటిల్ రంగంలోకి దిగి.. రాజాసింగ్‌ను బుజ్జగించే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది. కానీ రాజాసింగ్ వివరణతోపాటు ఆయన చేసిన వ్యాఖ్యలపై వారు సీరియస్ అయినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జాతీయ నాయకత్వానికి రాజసింగ్ రాజీనామా లేఖను రాష్ట్ర నాయకత్వం పంపిందని తెలుస్తుంది. ఇక అధ్యక్ష ఎన్నికల వేళ.. అతని నామినేషన్ అడ్డుకోవాలనుకుంటే.. తాము నామినేషన్ పత్రాలే రాజాసింగ్‌కు ఇచ్చే వారం కాదని అగ్రనాయకత్వం వివరణ ఇచ్చినట్లుట సమాచారం. ఈ వ్యవహారంపై బీజేపీ ప్రతినిధులు మరికాసేపట్లో అధికార ప్రకటన చేయనున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక పార్టీ నియమావళి ప్రకారం జరుగుతుందని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెల్లడించారు. ఈ ఎన్నిక ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతోందని తెలిపారు. అధ్యక్ష పదవికి అర్హులుగా ఉన్నవారికి మాత్రమే నామినేషన్ వేయడానికి పార్టీ అవకాశం ఇచ్చిందని

2 లో

## రేవంత్ పై హరీష్‌రావు ఫైర్



హైదరాబాద్: బీఆర్ఎస్ పాలనలో దేశానికే ఆదర్శమైన గురుకులాలు.. రేవంత్ ప్రభుత్వ పాలనా వైఫల్యం వల్ల నిర్వీర్యం అవుతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. విద్యావ్యవస్థపై కాంగ్రెస్ చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరితో లక్షలాది మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల భవిష్యత్‌ని ప్రశ్నార్థకం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా హరీష్‌రావు ట్వీట్ చేశారు. రేవంత్ పాలనలో గురుకుల పాఠశాలలు, కళాశాలల పరిస్థితి రోజురోజుకూ దిగజారుతుండటం శోచనీయమని హరీష్‌రావు అన్నారు. జనవరి నుంచి కాంట్రాక్టర్లకు బిల్లులు

2 లో

## ఉద్యోగులను రెచ్చగొడుతున్న ప్రతిపక్షం పొన్నం

హైదరాబాద్, జూన్ 30 ప్రభుత్వ ఉద్యోగులను ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, కానీ వారు ప్రజా సంక్షేమం కోసం విజ్ఞతతో వ్యవహరిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అనుగుణంగా నడుస్తోందన్నారు. ఢిల్లీలో బీజేపీతో దోస్తీ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం చేసిందని ప్రశ్నించారు. బాధ్యతా రహితంగా వ్యవహరించినందునే ఆ పార్టీకి ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారని, అలాగే వ్యవహరిస్తే భవిష్యత్తులో కనుమరుగూ చేస్తారని విమర్శించారు.

## జూబ్లీహిల్స్‌పై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం..



హైదరాబాద్: ఉపఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంపై గులాబీ జెండా ఎగురవేస్తామని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్‌అన్నారు. వెంగళరావునగర్ డివిజన్ సిద్దార్థనగర్ కమ్యూనిటీహాల్‌లో స్థానిక కార్పొరేటర్ దేదీప్య అధ్యక్షతన ఆదివారం రాత్రి దివంగత నేత మాగంటి గోపీనాథ్ సంతాప సభ జరిగింది. మాగంటి కుమారుడు వాత్సల్యానాథ్, కుమార్తెలు అక్షర నాగ, దిషిరా, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, రావుల శ్రీధర్‌రెడ్డి, సోహైల్ భాయ్, మాగంటి సోదరుడు మాగంటి వజ్రనాథ్, తదితరులు నివాళులర్పించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులను గోపీనాథ్ చేపట్టారని ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ అన్నారు.

## చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ కొత్త కూటమి..?

(%జూజుజ%) విస్తరణ, తాలిబాన్ పాలిత ఇస్లామిక్ ఎమిరేట్‌తో సహా ఈ ప్రాంతంలో సహకారాన్ని పెంచే మార్గాల చుట్టూ తిరిగింది. కొత్త ప్రభావవంతమైన ప్రాంతీయ వేదిక కోసం సమయం ఆసన్నమైందని చైనా, పాకిస్తాన్ రెండూ నమ్ముతున్నాయని నివేదికలో పేర్కొన్నారు. అయితే కున్మింగ్ సమావేశంలో పాల్గొన్నప్పటికీ చైనా, పాకిస్థాన్‌లతో కొత్త రాజకీయ కూటమిని ఏర్పాటు చేస్తున్నారనే వాదనలను బంగ్లాదేశ్ అధికారికంగా తోసిపుచ్చింది. ఈ సమావేశం రాజకీయ స్వభావం కలిగి లేదని, మూడు దేశాల మధ్య వ్యూహాత్మక కూటమిని సృష్టించినట్లు అర్థం చేసుకోకూడదని బంగ్లా అధికారులు స్పష్టం చేశారు.

## రాజాసింగ్‌పై అగ్ర నాయకత్వం సీరియస్

వివరించారు. ఎన్నిక ప్రక్రియలో ఏ లోపం లేకుండా దీనిని నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పది మంది సభ్యులు ప్రతిపాదించిన తర్వాత నామినేషన్ వేస్తారని వివరణ ఇచ్చారు. అయితే రాష్ట్ర అధ్యక్ష ఎన్నికపై మీడియాలో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ స్పష్టం చేశారు.

## రేవంత్ పై హరీష్‌రావు ఫైర్

చెల్లించకపోవడంతో కోడిగుడ్లు, మాంసం, అరటిపండ్ల సరఫరా నిలిచిపోయాయని చెప్పారు. బకాయిలు చెల్లించకుంటే జులై ఒకటోవ తేదీ నుంచి అన్నిరకాల ఆహార పదార్థాలు, ఇతర సామాగ్రి సరఫరాను నిలిపి వేస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరించే పరిస్థితి వచ్చిందని చెప్పుకొచ్చారు. మరోవైపు 13 నెలలుగా రూ. 450 కోట్లకు పైగా అద్దె బకాయిలు చెల్లించకపోవడంతో ఆయా భవనాల యజమానులు తాళాలు వేస్తున్న దుస్థితి ఉందని చెప్పారు. విద్యాసంవత్సరం ప్రారంభమై ఇన్ని రోజులు అవుతున్నా ఇప్పటి వరకు యూనిఫాం, టై, బెల్ట్, బూట్లు, స్కూల్ బ్యాగులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని విమర్శించారు హరీష్‌రావు.ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో యూనిఫామ్‌లు ఇవ్వకపోవడంతో పిల్లలు పాత, చినిగిపోయిన దుస్తులు వేసుకుంటున్నారని హరీష్‌రావు ఆరోపించారు. పదేళ్లలో అద్భుతంగా నడిచిన గురుకులాల వ్యవస్థ, రేవంత్ పాలనలో కుదేలవుతుండటం దురదృష్టకరమని చెప్పారు. దిగజారుతున్న గురుకులాల ఖ్యాతిని నిలబెట్టాలని, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేదపిల్లల భవిష్యత్‌ను కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆహార పదార్థాలు, ఇతర సామగ్రి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. యూనిఫామ్, బూట్లు, స్కూల్ బ్యాగులు తక్షణమే పంపిణీ చేయాలని హరీష్‌రావు కోరారు.

## బస్సులను పునరుద్ధరించాలి

### డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు -మల్లెపాక సాయిబాబ



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 30:** నియోజకవర్గకేంద్రం నుండి గతం లో నడిపిన ఆర్టీసీ సేవలు పునరుద్దరించాలని డిపో మేనేజర్ కు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా, బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు.తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి ఉదయం ఐదు గంటలకు ఖమ్మం అన్నారం హైదరాబాదు ఐదున్నర గంటలకు ఎనిమిదిన్నర గంటలకు హనుమకొండ గతంలో నడిచినటువంటి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు.నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ తుంగతుర్తి కి బస్సు సౌకర్యాలు లేక ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రజలు వైద్య సేవల అవసరం నిమిత్తం ఖమ్మం, హనుమకొండ కు నిత్యం ప్రయాణిస్తారని గతంలో నడిపిన సర్వీసులను పునరుద్ధరించి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు. నూతనంగా ఎలక్ట్రికల్ బస్సులు డిపో కు 79 వచ్చాయని అందులో కొన్నిటిని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి నడపాలని డిపో మేనేజర్ సీఐ గార్లను కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పాశ మైలారం పారిశ్రామికవాడలో రియాక్టర్ పేలుడు..

## 100మీటర్లు ఎగిరిపడ్డ కార్మికులు

సంగారెడ్డి పాశ మైలారం పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సీగాచి కెమికల్స్ పరిశ్రమలో భారీ పేలుడు జరిగింది. రియాక్టర్ పేలి మంటలు ఎగిసిపడ్డాయి. ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. పేలుడు శబ్దంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో 20మందికి పైగా కార్మికులకు తీవ్రంగా గాయపడినట్టుగా తెలిసింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుంది. ఫైర్ సిబ్బంది మంటలార్పుతున్నారు. ఘటనా స్థలానికి భారీగా అంబులెన్సులు, 108 సిబ్బంది చేరుకున్నారు. అటు కార్మికుల కుటుంబ సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో కంపెనీ దగ్గరకు చేరుకుంటున్నారు. ప్రమాదంలో తీవ్రగాయాలైన వారికి పటాన్‌చెరులో ప్రాథమిక చికిత్స అందిస్తున్నారు. పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు.ఫ్యాక్టరీలో పేలుడు దాటికి భవనం కుప్పకూలిపోయింది. పేలుడు ధాటికి కార్మికులు సైతం 100మీటర్ల దూరం ఎగిరిపడినట్టుగా తెలిసింది. ఎగిసి పడుతున్న మంటలు, దట్టమైన పొగతో పాటుగా ఆ ప్రాంతమంతా ఘాటైన వాసన అలుముకుంది. ఆ వాసనతో కార్మికులు ఊపిరి రాడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. పరిశ్రమలో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. ఫ్యాక్టరీ పరిసరాలు, చుట్టుపక్కల వారిని వెంటనే అక్కడ్నుంచి ఖాళీ చేయిస్తున్నారు అధికారులు. ప్రమాదంలో ఐదుగురు కార్మికులు సజీవదహనమైనట్టుగా తెలుస్తోంది. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తున్నారు. ఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని అధికారులు సూచించారు. ఘటనా స్థలంలో నాలుగు ఫైరింజన్లతో మంటలను ఆర్పుతున్నారు సిబ్బంది. ఈ కంపెనీలో మెడిసిన్స్ కి సంబంధించిన పౌడర్ తయారు చేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఇక్కడ పనిచేస్తున్నారని చెబుతున్నారు. కంపెనీలో దాదాపు 100 మంది వరకు పనిచేస్తుంటారని స్థానికులు చెబుతున్నారు. కంపెనీలో పనిచేస్తున్న తమ వాళ్లకు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయటం లేదని చెబుతున్నారు. ఈ రోజు ఉదయం 9గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్టుగా తెలిసింది. ఫ్యాక్టరీ లోపల చిక్కుకున్న వారి కోసం వారి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.సమాచారం అందిన వెంటనే సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్, ఎస్పీ హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలను పరిశీలిస్తున్నారు. రియాక్టర్ పేలుడుకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అగ్రి డ్రోన్ లపై రైతులకు అవగాహన కార్యక్రమం


**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 30:** తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతంగానికి సాగునీరు విద్యుత్ వనరులు అందించడంతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు సంభవించిందని సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. గగన్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో రైతులకు అగ్రి డ్రోన్ లపై అవగాహన సదస్సు నిర్వహించి వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో మరింత ఆర్థిక లాభాలను పొందుటకు డ్రోన్స్ ద్వారా చేసే పనులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుడిపాటి సైదులు




మాట్లాడుతూ...రైతులు పురుగు మందులను పిచికారీ చేయడానికి డ్రోన్ లను ఉపయోగించడం వల్ల రసాయనాలు పంటలపై ఏక రీతిగా ప్రయోగించ బడతాయన్నరు.ఇది ఉపయోగించిన రసాయనాల మొత్తాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందన్నారు.డ్రోన్ లు తక్కువ వ్యవధిలో పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయగలవని, తద్వారా మాన్యువల్ స్ప్రేయింగ్‌కు అవసరమైన శ్రమ మరియు సమయాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సొసైటీ కి వందనపు వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేనివి.

### డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య.



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 30:** తుంగతుర్తి సహకార సొసైటీకి వందనపు వెంకటేశ్వర్లు చేసిన సేవలు మరువలేనివని సహకార సొసైటీ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, టీపీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సహకార సొసైటీ ఆవరణలో 42 సంవత్సరాలు సేవలందించి పదవి విరమణ పొందిన వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ కార్యవర్గం, బంధుమిత్రులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు, స్థానికులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార సొసైటీలో క్లర్కుగా, కార్యదర్శిగా పనిచేసి అనంతరం సీఈవోగా 42 సంవత్సరాలు ఒకే దగ్గర అమూల్యమైన పనులు నిర్వర్తిస్తూ జిల్లా ఉత్తమ సీఈఓ అవార్డును పొందినట్లు పేర్కొన్నారు. సొసైటీలో రైతుల పట్ల క్రమశిక్షణ కలిగి ఉండి రుణాలు మంజూరు చేయడంలోనూ రుణమాఫీ విషయములోనూ రుణాల రికవరీ లోను అమూల్యమైన పాత్రులు పోషించినట్లు వారు తెలుపుతూ సొసైటీని తన ఇల్లు గా భావించి రాత్రి పది గంటల వరకు కూడా పనిచేసిన రోజులు ఉన్నట్లు గుర్తు చేశారు. పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్లకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగి ఉండి అతని సేవలు సమాజసేవలో రాణించాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ జిల్లా అధికారి, సొసైటీ వైస్ చైర్మన్ మోడం శ్రీలత ,సొసైటీ డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, పులుగుజ్జు యాకయ్య యాదగిరి, మజీద్, తిరుమల ప్రగడ కిషన్ రావు ,పెండెం రాంమూర్తి ,ముత్యాల వెంకన్న ముత్యాల మల్లయ్య ,సంకినేని గోపాలరావు, పోలవరపు సంతోష్ ,బండారు దయాకర్ ,ఓరుగంటి శ్రీనివాస్ తల్లాడ కేదారి ఓరుగంటి అశోక్ బంధుమిత్రులు రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూన్ 30(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం (01.07.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొండాపూర్ అగ్రికల్చర్. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, పవర్ గ్రిడ్.పోచారం మున్సిపల్ పరిధిలో మంగళవారం (01.07.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కొర్రెముల విలేజ్, చౌదర్ గూడా, వెంకటాపూర్, ముక్తా, తెనుగూడెం, 2 బిహెచ్కె, బాలాజీ నగర్, సాదా తల్లి గూడా, సుప్రభాత్ టౌన్షిప్, ఓయూ కాలనీ, కొర్రెముల ఎక్స్ రోడ్. మధ్యాహ్నం 14.30 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడా, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## హెచ్ఆర్సీ మేడ్చల్ జిల్లా ఆర్గనైజర్ గా ప్రసాద్

### సన్మానించిన లింగాపురం వాసులు

**ఘట్కేసర్ జూన్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన కనకుంట్ల ప్రసాద్ హెచ్ ఆర్ సి లో మేడ్చల్ జిల్లా ఆర్గనైజర్ గా ఎన్నికైనందుకు లింగాపురం వాసులు హర్షం వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా ఆర్గనైజర్ గా ఎన్నికైనందుకు తనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుజకుంట నరసింహ, భవన్లపెల్లి సదానందం, బర్ల రమేష్, గంటపాక సూర్యం, ఎర్రబెల్లి సురేందర్, గంటపాక సుమన్, కొమ్ము నాగయ్య పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :** దేవరుప్పుల మండలంలోని మాదాపురం ప్రాథమిక పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత సంవత్సరం 29 మంది విద్యార్థులతో ఉన్న పాఠశాల ఈ విద్యా సంవత్సరంలో 90 మంది విద్యార్థులతో జిల్లాలో అత్యధికంగా విద్యార్థులను నమోదు చేసుకున్న పాఠశాలల్లో మూడవ స్థానంలో నిలిచిందని, కంప్యూటర్ విద్య ద్వారా ఇంత ప్రగతి సాధించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పాఠశాల అభివృద్ధికి పాటుపడిన గ్రామ యువకులు సతీశ్, నరేశ్, యాకూబ్ లను, పాఠశాలలో అన్ని కార్యక్రమాలు జరిగేలా శ్రద్ధ తీసుకుంటున్న ప్రధానోపాధ్యాయురాలు లలితను మరియు దాత రమేశ్ ను డీఈవో మరియు ఎంఈఓ సన్మానించారు. పాఠశాలలను అకాడమిక్ గా అభివృద్ధి చేయడంలో, విద్యార్థులకు విద్య ద్వారా మంచి భవిష్యత్తును అందించడంలో ఉపాధ్యాయుల కృషి ముఖ్యమైనదని, సావిత్రిబాయి పూలే ఆశయాలతో ఉపాధ్యాయులు విద్యార్థుల



సర్వతోముఖాభివృద్ధికి పాటుపడాలని ఎంఈఓ జి. కళావతి అన్నారు. కార్యక్రమానికి జిల్లా అధికారులు ఏసీజీ రవికుమార్, డి సి ఈ బి చైర్మన్ చంద్రభాను హాజరయ్యారు. కోలుకొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న, మాదాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేశ్, ఏ ఏ పి సి చైర్మన్ వసంతలతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు సుర్జీత్, జీవన్, నర్సయ్య, తల్లిదండ్రులు, యువకులు, అంగన్వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తదనంతరం మాదాపురం డిఇఓ మరియు జిల్లా అధికారులు, ఎంఈఓ మాదాపురం ఉన్నత పాఠశాలను సందర్శించారు. డీఈవో పదవ తరగతి విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ, తాను అట్టడుగు స్థాయి నుంచి జిల్లా విద్యాశాఖ అధికారి స్థాయికి తన విద్య వల్లనే చేరుకున్నానని, విద్యార్థులందరూ పట్టుదలగా చదివి పదవ తరగతి ఫైనల్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని, తల్లిదండ్రులు గురువులు సంతోషించేలా గొప్ప స్థానానికి ఎదిగి, ఈ సమాజానికి సేవ చేయాలని సూచించారు.

# నాగారం నూతన సీఐగా డి. నాగేశ్వరరావు బాధ్యతల స్వీకరణ



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 30 )**నాగారం మండలం నూతన సీఐగా డి.నాగేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. నాగారం మండలం సీఐగా విధులు నిర్వహించిన రఘువీర్ రెడ్డిని హైదరాబాద్ ఐజీ కార్యాలయంకు బదిలీచేశారు. గతంలో హైదరాబాద్ ఐజి కార్యాలయంలో సీఐగా విధులు నిర్వహించిన డి.నాగేశ్వరరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, గంజాయి, అక్రమ ఇసుక రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు - రాచకొండ అడిషనల్ డిసిపి వెంకట్ రమణ



**ఘట్కేసర్ జూన్ 30 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తోట మహేందర్ పదవి విరమణ కార్యక్రమం సోమవారం సాయంత్రం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాచకొండ అడిషనల్ డీసీపీ వెంకటరమణ పాల్గొన్నారు. డిసిపి వెంకటరమణ తోట మహేందర్ దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఏసీపి చక్రపాణి, ఘట్కేసర్ ఎస్హెచ్ఓ పందిరి పరుశురాం, క్రైమ్ సిఐ శ్రీనివాస్, ఎస్సైలు ప్రభాకర్ రెడ్డి, సాయికుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పౌర హక్కుల దినోత్సవం



**పోచారం జూన్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని యమనంపేటలో రెండో వార్డ్ అంబేద్కర్ భవన్లో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తాల్కరాములు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ కావ్య రెడ్డి పాల్గొన్నారు. తాను మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అనగారే వర్గాల ఎదుర్కొంటున్న సమస్యలపై తమకు చెలి తెలియజేయాలని, వారికి ప్రభుత్వం ఇచ్చే పథకాలు గురించి తెలియజేయడం జరిగింది. దళితులు ఇంకా ఎవరైనా ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఓయ్ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హెచ్ డబ్ల్యూ ఓ ధనియా నాయక్, వార్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్, సూపర్వైజర్ సదానంద్, మీసాల యోగానంద, జాన్, మోహన్, యమనంపేట అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

# సాయి హిల్స్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్



**మేడిపల్లి ( నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ సాయి హిల్స్ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను మున్సిపల్ కమీషనర్ త్రిల్లేశ్వర్ రావు ఆదేశాల ప్రకారం సోమవారం ప్రారంభించడం జరిగింది.

అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దగ్గరుండి కాలనీ వాసులతో పరిశీలించి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో సాయి హిల్స్ కాలనీ అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, కాలనీ పెద్దలు మహేందర్, సత్యనారాయణ, రాంలింగ రెడ్డి, భానుశేఖర్,రాజి రెడ్డి,శ్రవణ్, హరి, రాకేష్ రెడ్డి,రమేష్ రెడ్డి,మహేష్, రాములు, ప్రవీణ్, భాను, రంజిత్ మరియు మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్స్ లింగ స్వామి, నవీన్ రెడ్డి, కాంట్రాక్టర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చక్కగా చదువుకొని అత్యధిక మార్కులు సాధించాలి.

## జిల్లా విద్యాశాఖాధికారి దర్శనం భోజన్న



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):**దేవరుప్పుల మండలం మాధాపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాధాపురం పాఠశాలలో నేరుగా పదవ తరగతికి వెళ్ళి పాఠ్య బోధనాభ్యసన ప్రక్రియను పరిశీలించి,విద్యార్థులతో ముచ్చటించారు.గురువులను గౌరవించిన వారే విద్యాబుద్ధులు నేర్చుకోగలరని,వారే జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదుగుతారని,పాఠశాలలో నేర్చుకున్న అంశాలను తిరిగి ఇంటి వద్ద సాధన చేస్తూ అన్ని పాఠ్యాంశాలపై పట్టు సాధించాలని,చక్కని వాతావరణంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో అన్ని రకాల వసతులతో పాఠశాల అలరారుతున్నదని,విద్యార్థులు చక్కగా చదువుకొని పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని కోరగా విద్యార్థులు రెట్టింపు ఉత్సాహంతో జిల్లాలో ప్రథమ స్థానం పొందుతామని హామీ ఇచ్చారు.అనంతరం గత సంవత్సరం పదవ తరగతి ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం,ఈ సంవత్సరం బడిలో నమోదు గణనీయంగా పెరగడం పట్ల ప్రధానోపాధ్యాయులు వీరగోని రవేశ్ ని, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.పాఠశాల నిర్వహణ, విద్యార్థుల ప్రతిస్పందన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఇదే ఒరవడితో ముందుకు సాగవలసిందిగా సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి వెంట ఎసిజిఇ త్యాగరాజన్ రవికుమార్,డిసిఇబి కార్యదర్శి చంద్రభాను,మండల విద్యాశాఖ అధికారి జి.కళావతి,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పసునూరి సోమరాజు, మాధవి,శివలింగం, అశోక్,సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

## బోయిని లింగయ్య మండల విద్యాధికారి

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 30:** తుంగతుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఖాళీగా ఉన్న సిఆర్టి పోస్టుల భర్తీకి గెస్ట్ సి ఆర్ టి లుగా బోధన చేయడానికి అర్హత గల మహిళ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి బోయిని లింగయ్య తెలిపారు. ఇంగ్లీష్ మరియు ఫిజిక్స్ సబ్జెక్టులలో బోధన చేయడానికి ఆసక్తి ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు అన్ని సర్టిఫికెట్లు జతపరిచి న దరఖాస్తులను బుధవారం సాయంత్రం ఐదు గంటల్లోగా కస్తూర్బా విద్యాలయ ఎస్ఓ కల్పనకు అందజేయాలని కోరారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన ఎమ్మార్వో




**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం ధర్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేయగా మండల ఎమ్మార్వో ఆండాలు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.కేంద్ర ప్రభుత్వ పథకాలలోఇంకా ప్రయోజనాలు పొందని అర్హత కలిగిన లబ్ధిదారులు ఈ పథకాలకు దరఖాస్తు చేసుకుని ఉపయోగించుకోవాలని రూపదేవి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి అమరేందర్ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ తరుణ్, మెడికల్ ఆఫీసర్ రవితేజ,ఏఈఓ సంతోష్ , పంచాయతీ కార్యదర్శులు .వెంకటేశ్వర్లు, సంతోషిని, ఉపేందర్. మధు , సి ఎఫ్ ఎల్ బ్యాంకు కౌన్సిలర్ రవివర్మ ,స్వాతి ఏఎన్ఎం శ్రీదేవి ,ఆశ కార్యకర్త రమా అంగన్వాడి టీచర్ పద్మఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు మోహన్ లాల్, ధర్మపురం క్లస్టర్ సంబంధించిన అంగన్వాడీ టీచర్లు, ఆషా వర్కర్లు, వివో ఏ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గిరిజన గ్రామ ప్రజలు, తదితరులు,పాల్గొన్నారు.

# హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: హృదయ వెల్ఫేర్ అసోసియేషన్, వేటపాలెం దోగుపర్తి మల్లికార్జున రావు ఆర్థిక సహకారంతో సోమవారం వేటపాలెం మండల పరిషత్ ఎన్ జే వై సి ప్రాథమిక పాఠశాలలోని పిల్లలకు ఉచితంగా రాత పుస్తకములు అందజేయడం జరిగింది. ప్రెసిడెంట్ ఎం సునీల్ కుమార్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని, అందుకోసం పిల్లలు పాఠశాలకు ప్రతిరోజు హాజరై, క్రమశిక్షణతో మంచి నడవడిక అలవరుచుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు గుంటూరు శివశంకర్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన నిరుపేద పిల్లలకు రాత పుస్తకాలు అందజేయడం చాలా గొప్ప విషయమని, అందుకు హృదయ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో, పాఠశాలను మరింత అభివృద్ధి చేసి, విద్యార్థుల సంఖ్యను పెంచడంలో ఉపాధ్యాయులందరం కలసికట్టుగా పాటు బడదామని తెలియజేశారు. అంతేకాకుండా వేటపాలెంలో మంచి మనసున్న దాతలు ఎంతోమంది ఉన్నారని, వారందరూ మా పాఠశాల అభివృద్ధికి సహాయం చేసేందుకు ముందుకు రావాలని అన్నారు.

# కార్యదర్శులకు పనిభారం తగ్గించాలి

పంచాయతీల పరిధిలో విధులు నిర్వహిస్తు న్న కార్యదర్శులకు పనిభారం తగ్గించాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సోమవా రం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో ఎన్.అర్జునరావు, డిప్యూ టీ ఎంపీడీవో ఎల్.గోపాలరావులకు వినతిప త్రం అందించారు. ఈసందర్భంగా వీరు మా ట్లాడారు. ఉదయం 6 గంటల నుంచి పారిశు? ద్య నిర్వహణ పనులకు హాజరు కావడం కష్టతరంగా ఉందని, వారంలో రెండు రోజులు పాటు ఈ విధుల నిర్వహణకు వెసులబాటు కల్పించాల ని కోరారు. చెత్త సేకరణపై ఐవీఆర్ఎస్ కాల్స్ ఆధారంగా కార్యదర్శు ల పనితీరును బేరీజు వేస్తున్నారు. దీనిని ఉప సంహరించాలన్నారు. ఇలా అనేక సమస్యలతో సతమతం అవుతున్నామని, తమ డిమాండ్ల సాధనకు ఈనెల 4న నల్ల బ్యాడ్జీలతో నిరసన చేయనున్నట్లు వారు తెలిపారు. నిరసలకు స్పందించకుంటే 9న పెన్డౌన్ నిర్వహిస్తామని, సకాలంలో స్పందించకుంటే 15వ తేదీ నుంచి శాంతి యుత నిరసనలు చేపడతామని తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసిన ఇన్ఫోసిటీ ప్రాజెక్ట్స్ చైర్మన్ జి ఎం రెడ్డి



**ఘట్కేసర్ జూన్ 30 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ దుర్గమ్మ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి,మధు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఇన్ఫోసిటీ ప్రాజెక్ట్స్ చైర్మన్ జి ఎం రెడ్డి ని సంప్రదించగా సోమవారం రోజు ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయల నగదును శివా చౌదరి మధులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాత జి ఏం రెడ్డి కి ఆలయ నిర్మాణ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ) :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం ఎంపీటీసీల గ్రామాల పరిధిలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీల గెలుపుకై ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలని బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో ప్రజలను మోసం చేసిందని. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితి లేదని. అందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల్లో తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళ భృతి 2500 ఎందుకు ఇస్తలేరు. కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధాప్య పింఛన్ 4000 రూపాయలు మోసం చేశారు. నిరుద్యోగల భృతి 3000 రూపాయలు ఎందుకు ఇవ్వలేదు. ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తానని మహిళలను కూడా మోసం చేశారు. కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం కూడా ఇవ్వలేదు. దళిత బంధు 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తాం అని దళితులను కూడా మోసం చేశారు. రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 వేలు ఇస్తున్నాము అని రైతులను కూడా మోసం చేశారు. కౌలు రైతుకు కూడా రైతు భరోసా ఇస్తామని ఎందుకు ఇవ్వలేదు. ఒక సంవత్సరం లోపు రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకసారి ఆలోచించుకోవాలని అన్నారు. జాబ్ మేళా క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వడం లేదు. ఆటో అన్నలకు ఇస్తానన్న 10000 ఎందుకు ఇవ్వలేదు వాళ్లను కూడా మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవన్నీ మోసం చేసుకుంటూ పోతున్నాడని పల్ల సుందర్ రం రెడ్డి మండిపడ్డారు. డిఏలు పిఆర్సి అని ఇస్తాం అని

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలి

## కార్యకర్తల సమావేశం నిర్వహించిన జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాం రెడ్డి



ఎందుకు మోసం చేసింది ప్రభుత్వం నియోజకవర్గం ఎమ్మెల్యే జీతం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతా హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎక్కడ తన జీవితం ఖర్చు చేశారో చెప్పాలని కోరారు. ఇవన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంకెన్నాళ్లు ప్రజలను మోసం చేసుకుంటూ పోతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలు ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని మళ్లీ కెసిఆర్ ఏ రావాలంటూ గ్రామాలలో నినాదాలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల ఇన్చార్జి గాంధీ నాయక్, దేవరుప్పుల ఎంపిటిసి పరిధి ఇంచార్జ్ కొల్లూరు సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలా సుందర్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, రామ్ సింగ్ నాయక్, జోగు సోమ నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు లోడంగి వెంకటేశ్వర్లు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏనుమాముల పర్యటనలో భాగంగా వాటర్ ట్యాంక్ ని పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు



**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14 వ డివిజన్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం ఏనుమాముల వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉందని స్థానిక నాయకుల సమాచారం మేరకు వాటర్ ట్యాంక్ ను పరిశీలించి త్వరలోనే





అధికారులతో మాట్లాడి నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు అలాగే ఎనుమాముల పాత గ్రామ పంచాయితీ భవనాన్ని సందర్శించి మరమ్మత్తులు చేయించి అలాగే గ్రామంలోని పలు సమస్యలను మీద చర్చించి త్వరితగతన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు.

తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన స్థానిక నాయకులు కార్యకర్తలు.

ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, నా పార్టీ అధ్యక్షుడు సౌరం చిన్నయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు సౌరం బుచ్చమ్మ తో పాటు డివిజన్ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దైవాలరావూరులో పర్యటించిన వైద్య బృందం




**నమస్తే హైదరాబాద్ :** దైవాలరావూరు గ్రామంలో సోమవారం జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైద్య బృందం పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థుల దంతాలను పరీక్షించారు. ఫ్లోరోసిస్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం హైస్కూల్లో ఉన్న ఆర్వో ప్లాంట్ నీటిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అక్షిత, డాక్టర్ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలో ఇంటింటికి నీరు అందించడమే లక్ష్యం




**నమస్తే హైదరాబాద్ :** కొరిశపాడు లోని నీటి కొళాయి పైప్ లైన్ పనులను సోమవారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కాలేషా పరిశీలించారు. పైప్లైలను సక్రమంగా బిగించాలని ఆయన వర్కర్లకు సూచించారు. అనంతరం కాలేషా మాట్లాడుతూ గ్రామంలో పైప్లైన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. త్వరలోనే ఇంటింటికి నీటిని అందిస్తామని ఆయన చెప్పారు. మండల కార్యాలయం నందు వాటర్ ట్యాంక్ కూడా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. నీటి సరఫరా విషయంలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాలేషా సూచించారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ శ్రీనివాసరాజు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** విజ్ఞప్తి నక్కపల్లి మండలం, డి . ఎల్.పురం రైతులు వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ కొరకు ఫేజ్ 2లో భాగంగా మరలా పభుత్వం భూసేకరణ చేయుటకు కొంత మేర భూములను తీసుకొనుట కొరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని పంపుతున్నారు మనం ఐక్యంగా పోరాడి ఎట్టి పరిస్థితుల్లో అయినా ప్రాణ త్యాగాలకైన సిద్ధం కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ మా భూములు ఇచ్చేది లేదని స్థానిక రైతులు ముక్త కంఠంతో నినాదాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో %వఇ ఎజ్్ఎ% సభ్యులు గింజాల రమణ, వేగేశ్న సూరిబాబు రాజుగారు, అయినంపూడి తాతరాజుగారు, గింజల చిన తాతలుగారు మరియు తదితర రైతాంగం పాల్గొన్నారు

# రైతులకు సాంకేతిక పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే కన్నా





**నమస్తే హైదరాబాద్ :** ముప్పాళ్ల మండలం చాగంటి వారి పాలెం మెయిన్ రోడ్ గ్రౌండ్ నందు పంటల పై మందులను పిచికారి చేసే పది లక్షల రూపాయలు విలువైన డ్రోన్లను. రాయితీ మీద 1,96,200కు ఇరుకుపాలెం గ్రామానికి చెందిన చంద్రబోస్ డ్రోన్ గ్రూప్ మరియు బొల్లవరం గ్రామానికి చెందిన సిద్ధివిఘ్నేశ్వర కిసాన్ డ్రోన్ గ్రూప్ కు శాసన సభ్యులు కన్నా చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేశారు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరికరాలను పెద్ద మొత్తంలో రాయితీపై కూటమి ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని శాసనసభ్యులు కన్నా లక్ష్మి నారాయణ తెలియజేశారు

ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెలుగురికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే కన్నా





**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్ వద్ద గల వెలుగురి వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రైతుకు ఏ కష్టం రానివ్వం... రైతు సంక్షేమమే లక్ష్యం

<u>పంగులూరు, ఇంకొల్లు పర్చూరులో నూతన కేంద్రాలు</u>

<u>రైతుకు వెన్నుదన్నుగా కూటమి ప్రభుత్వం రైతులకు అందుబాటులో మరిన్ని కొనుగోలు కేంద్రాలు</u>

<u>చివర రైతు వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వాన్ని</u>

<u>రైతు ప్రయోజనాలే ప్రభుత్వానికి ముఖ్యం</u>

<u>కంపెనీలు మోసం చేసిన రైతు వెన్నంటే ప్రభుత్వం</u>

<u>బర్లీ కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో మంత్రులు కొలుసు,గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి</u>



బాపట్ల జిల్లాలో మూడు బ్లాక్ బర్లీ కొనుగోలు కేంద్రాలను మంత్రి పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లతో కలిసి రిబ్బన్ కత్తిరించి సోమవారం ప్రారంభించారు. జె పంగులూరు మండలం జె.పంగులూరు గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఒక కేంద్రం ప్రారంభించగా, ఇంకొల్లు మండలం ఇంకొల్లు మార్కెట్ యార్డులో మరొక కేంద్రం ఏర్పాటు చేశారు. పర్చూరు మండలం వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో ఒక కొనుగోలు కేంద్రాన్ని మంత్రి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బ్లాక్ బర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతులంతా ధైర్యంగా ఉండాలని మంత్రులు వారికి భరోసా కల్పించారు.

రైతు సంక్షేమమే లక్ష్యంగా కృషి.... ఎమ్మెల్యే ఏలూరి

రైతుల పక్షాన బాధ్యతతో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేయడం సాహసోపేతమైన నిర్ణయమని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి, కొనుగోలుకు రంగ ప్రవేశం చేసిందన్నారు. 48 గంటల్లోనే రైతుల ఖాతాలలోకి డబ్బులు వేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విదేశీ మారక ద్రవ్యం అత్యధికంగా కల్పించిన బ్లాక్ బర్లీ పొగాకు రైతులు ఇప్పుడు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పారదర్శకంగా పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. 20 శాతానికి మించి తేమ ఉండరాదన్నారు. ప్రతిరోజు 3000 క్వింటాళ్ల పొగాకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పూర్తిస్థాయిలో అన్ని కొనుగోలు కేంద్రాలను అందుబాటులో తీసుకొస్తామన్నారు. రైతులెవరు అధైర్య పడవద్దు అని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. చివరి రైతు వరకు పొగ కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని వెల్లడించారు.రైతుల నుంచి పూర్తిగా పొగాకు కొనుగోలు ముగిసే వరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని, రైతులెవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. ఏ రైతుకు కష్టం రానివ్వమన్నారు. రైతు బిడ్డగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న నిర్ణయం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ కుమార్, మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ,బాపట్ల, చీరాల ఆర్డీవోలు పి గ్లోరియా, చంద్రశేఖర్, మార్కెటింగ్ శాఖ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్‌లకు త్రిసభ్య కమిటీలు

**నమస్తే హైదరాబాద్ :** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల(పీఏసీఎస్)కు త్రిసభ్య కమిటీలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు పర్సన్ ఇన్చార్జి (పీఐసీ)ని నియమించారు. ఈ మేరకు కిమిడి నాగార్జున ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. పీఏసీఎస్‌లకు ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడంతో అన్ని వ్యవసాయ పరపతి సంఘాలకు త్రి సభ్య కమిటీలను నియమించనున్నారు. విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో వున్న 94 వ్యవసాయ పరపతి సంఘాలకు కమిటీలు రానున్నాయి. ఎవరెవరికి పదవులు ఇవ్వాలన్న దానిపై ఇప్పటికే ఎమ్మెల్యేలు జాబితాలు ఇచ్చారు. క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని వాటిని సిద్ధం చేశారు. వైసీపీ హయాంలో అస్తవ్యస్తంగా మారిన సొసైటీలను గాడిన పెట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# అయ్యవారిపల్లెలో నట్ల నివారణ మందు కార్య క్రమం




**నమస్తే హైదరాబాద్ :** పోకూరీ మాల్యాద్రి, మండల పరిధిలోని అయ్యవారిపల్లెలో గొర్రెలు, మేకలకు నట్ల నివారణ మందు పంపిణీ కార్యక్రమం పోకూరు ఇంచార్జి పశు వైద్య అధికారి ఎస్. సుధాకర్ ఆధ్వర్యంలోస సోమవారం జరిగింది. ఈ కార్య క్రమంలో పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రహ్మయ్యనీ సన్మానించిన సౌమిత్ చౌదరి



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గ గుంటూరులోని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన తోలిఅడుగు సభలో పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా ఏటుకూరి బ్రహ్మయ్యను నియమించారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా పెదకూరపాడు తెదేపామండల యువ నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి బ్రహ్మయను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు చౌదరి మాట్లాడుతూ సుమర్ధవంతంగా పేద బడుగు బలహీన అన్ని వర్గాల వారిని సమన్వయంతో కలుపుకుపోతూ పదవికి వన్నె తేవాలని తెలిపారు భవిష్యత్తులో మరెన్నో కీలక పదవులు బ్రహ్మయ్య గారి నిర్వహించాలని చౌదరి కోరారు మండల పార్టీని సత్తా ఉన్న నాయకుడిగా నడిపించాలని తెలిపారు

# దైవాలరావూరులో పర్యటించిన వైద్య బృందం




**నమస్తే హైదరాబాద్ :** దైవాలరావూరు గ్రామంలో సోమవారం జాతీయ ఫ్లోరోసిస్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా వైద్య బృందం పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థుల దంతాలను పరీక్షించారు. ఫ్లోరోసిస్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం హైస్కూల్లో ఉన్న ఆర్వో ప్లాంట్ నీటిని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అక్షిత, డాక్టర్ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# "పిల్లల విద్యాభివృద్ధిలో తల్లి పాత్ర" పై మండల స్థాయిలో పోటీలు నిర్వహించిన -జెడ్ పి హెచ్ స్కూల్

**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: వేటపాలెం మండల ఎంఈఓ జెవి సుబ్బయ్య ఆదేశాల మేరకు "తల్లికి వందనం " కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఉమ్మిటి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ప్రాథమిక స్థాయి, హైస్కూల్ విద్యార్థులకు " పిల్లల విద్యాభివృద్ధిలో తల్లి పాత్ర" అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్, పాటలు పాడటం, కథలు చెప్పడం పై పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 90 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. కుసుమ కుమారి, పోతురాజు, పద్మజ, బ్రహ్మానంద రెడ్డి, నాగ సునీత జడ్జిలుగా వ్యవహరించడం జరిగింది. వ్యాసరచన జూనియర్స్ లో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన సదాఫ్, సీనియర్స్ లో వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ కు చెందిన కె షణ్ముఖ ప్రియ ప్రథమ స్థానం, వక్తృత్వ పోటీలలో జూనియర్స్ లో శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం కు చెందిన షేక్ ఆఫ్రిన్, సీనియర్స్ లో ఎం జె పి గురుకుల పాఠశాలకు చెందిన కు చెందిన ఎం పృద్వి ప్రథమ స్థానం, పెయింటింగ్ సబ్ జూనియర్స్ లో ఎంపియుపి స్కూల్ కొత్త రెడ్డిపాలెం కు చెందిన ఆర్ కీర్తన, జూనియర్స్, సీనియర్స్ లో దేశాయిపేట హైస్కూల్ కు చెందిన పివిఏ హాసిని, సుగుణ ప్రథమ స్థానం, పాటల పోటీలలో ప్రాథమిక స్థాయిలో ఎంపీయుపి స్కూల్ కొత్త రెడ్డిపాలెం కు చెందిన ఏ గాయత్రి, జూనియర్స్ లో వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ కు చెందిన కె రాము ప్రథమ స్థానం పొందారు. వివిధ పోటీలలో మండల స్థాయిలో ప్రథమ



స్థానం సాధించినవారు జూలై 1 న చీరాల నియోజకవర్గం స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. అక్కడ వివిధ పోటీలలోప్రథమ స్థానం సాధించిన వారికి ప్రజా ప్రతినిధులు బహుమతులతో సత్కారం చేస్తారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి నాని రోజా, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టిడిపిసమీక్ష సమావేశం.. ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో సి ఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కందుకూరు నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి సంక్షేమంపై సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపిజులై 2 వ తేదీ నుంచి జరగనున్న కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఏం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు.పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పై క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్, పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు.ముందుగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయనందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే , పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నాయకులు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జూలై 2వ తేదీ నుంచి సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి కందుకూరు నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు పార్టీ నాయకులు కార్యకర్తల తెలియజేయాలని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే గుర్తిస్తే వాటిని పరిష్కరించేందుకు కృషి చేద్దామని ఆయన నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు.రాష్ట్రం ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కానీ ప్రతిపక్షం లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అత్యధిక సీట్లతో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేశారని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తామని తెలియజేశారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం రద్దు చేసిన అనేక సంక్షేమ పథకాలను తిరిగి కొనసాగిస్తూ, ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేశామని, దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని శ్రీకారం చుడుతున్నామని , త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 20 వేల రూపాయలు అందజేస్తున్నట్లు ఆయన అన్నారు.గత సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గం లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పట్టణ టిడిపి అధ్యక్షులు మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, షేక్ రఫీ వడ్డెళ్ళ రవిచంద్ర క్లస్టర్, యూనిట్ బూత్ , అయా గ్రామ వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంకుస్థాపన మహొత్సవం లోపాల్గొన్న ఎమ్మెల్యే కన్నా





**నమస్తే హైదరాబాద్ :** ముప్పాళ్ల మండలంగోళ్ళపాడు గ్రామం వద్ద రెండు కోట్ల అరవైవేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న కేజీబీవీ జూనియర్ కళాశాలకు శంకుస్థాపన చేసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నాలక్ష్మి నారాయణ ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏటుకూరి బ్రహ్మయ్యకు శుభాకాంక్షలు తెలిపిన సరిపూడి రామారావు

**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండల తెదేపా నూతన అధ్యక్షులుగా నియమితులైన ఏటుకూరి బ్రహ్మయ్యకు జలాలపురం తెదేపా నాయకులు సరిపూడి రామారావు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అన్ని వర్గాలను సమన్వయంతో కలుపుకుపోతూ పెద్దకూరపాడు మండలంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని బ్రహ్మయ్య గారు మరెన్నో పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు



# స్మార్ట్ సిటీస్ మిషన్ అంశంపై సమావేశం



నమస్తే హైదరాబాద్ :, ,ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్ లో "స్మార్ట్ సిటీస్ మిషన్" అనే అంశంపై గృహ , పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశం సోమవారం జరిగింది. సమావేశములో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి: డాక్టర్ సాయి తేజ



నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రజలందరూ ప్రస్తుతం సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాయి తేజ సూచించారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున అంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇంటి చుట్టు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగటం మంచిదని డాక్టర్ సాయి తేజ సూచించారు. అప్పటికప్పుడు వండిన వేడి ఆహారాలను మాత్రమే తీసుకోవాలని ఆయన తెలియజేశారు. డెంగ్యూ వంటి ప్రాణాంతకర వ్యాధులు రాకుండా దోమతెరలు, ఆల్ అవుట్ వంటి వాటిని వాడాలని చెప్పారు. ప్రతిరోజు వ్యాయామం తగినంత నిద్ర ఉండాలని పేర్కొన్నారు. బయట దొరికే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు. సలహాలు సూచనలకు 7981321909 సంప్రదించాలని కోరారు.

# ప్రజా సమస్యలలో అర్జీలు స్వీకరించిన ఎమ్మార్వో, ఎండిఓ



నమస్తే హైదరాబాద్ : తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సుబ్బారెడ్డి, ఎండిఓ రాజ్యలక్ష్మి లు పాల్గొని సమస్యలపై వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల సన్మానించిన భాష్యం ప్రవీణ్





నమస్తే హైదరాబాద్ : గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు వెనిగండ్ల రాము పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆఫీస్ కి విచ్చేసిన సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# తాసిల్దార్ నాగరాజుకు అర్జీలు అందజేసిన సిపిఐ నాయకులు





నమస్తే హైదరాబాద్ : ఎన్నికల సందర్భంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా నివేశ స్థలాలు లేని నిరుపేదలకు నివేశ స్థలాలిచ్చి గృహ నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో కోసూరు గ్రామంలో ర్యాలీ నిర్వహించి మండల కేంద్రమైన క్రోసూరు లోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారంహొఅర్జీల కార్యక్రమాన్ని చేపట్టారు నియోజకవర్గ సిపిఐ నాయకులు ఈ సందర్భంగా జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులుహొ భైరవపట్నంహొ రామకృష్ణ పెద్దకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూడు గూడు లేని నిరుపేదలకు అండ సిపిఐ పార్టీ అని అన్నారు పేద ప్రజలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీహొ పోరాడుతూనే ఉంటుందనిహొతెలిపారు క్రోసూరు తో పాటు వివిధ గ్రామాలలో నివేశ స్థలాలు లేని నిరుపేదలు ఉన్నట్లు గుర్తించామని అన్నారు కూటమి ప్రభుత్వం ప్రకటించినట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సీట్లు ఇచ్చి పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని యోగ్యమైన గృహ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హత కలిగిన వితంతు వికలాంగులు వయోవృద్ధులకు అందాల్సిన పెన్షన్ కొంతమందికి అందటం లేదని నిజమైన లబ్ధిదారులను ప్రభుత్వపరంగా రీ సర్వే చేసి అర్హత కలిగిన వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్ విడుదల చేయాలని కోరారు రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద ప్రజల హక్కులను పరిరక్షించబడే విధంగా ఉద్యమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో నిరంతరం కొనసాగుతూ ఉందని తెలిపారు అనంతరం నివేశ స్థలాలు లేని నిరుపేదలు నివేశ స్థలాల కోసం వ్రాయించుకున్న నివేశ స్థల అర్జీలను స్థానిక తాసిల్దార్ నాగరాజుకుహొ అందజేశారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శిహొ పోతుగంటి నాగేశ్వరరావుహొ రైతు సంఘం కార్యదర్శి కంచేటి పెద్దబ్బాయి, కోసూరు పట్టణ సిపిఐ కార్యదర్శి యాదగిరి కాళిదాసు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అన్నం పెట్టే రైతులు పై కేసులు పెడతారా



**కరేడు గ్రామ రైతులకు మేమున్నాం**

**కరేడు గ్రామ రైతుల భూముల జోలికొస్తే సహించం**

**పోలీసుల తీరుపై ఆగ్రహం**

**సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో జూలై 2న కరేడు గ్రామపంచాయతీ సందర్శన**

**కే వి వి ప్రసాద్**

నమస్తే హైదరాబాద్ : నాగ బ్రహ్మం,అన్నం పెట్టే రైతులపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఇది కూటమి ప్రభుత్వానికి పరాకాష్ట అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ మండిపడ్డారు. సోమవారం కరేడులో గ్రామ రైతులను కలిసిన ఆయన వారి ఆవేదనను విన్న తర్వాత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అనంతరం కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మాత్రం మేము రైతు పక్షపాతులమని నమ్మబలికి గెలిచిన అనంతరం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతులను ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. కరేడు గ్రామ రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి వెంట మేము నడుస్తామని ఆయన తెలిపారు. ఏ ప్రభుత్వం వచ్చినా పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగించటం సర్వసాధారణమైందని పోలీసులు కూడా అన్నం పెట్టే రైతులపై ప్రవర్తించిన తీరు సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరుతో రైతులను మోసం చేస్తూ కనీసం వారితో సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయంతో సంబంధం లేకుండా నోటీసులను పంపించి భయభ్రాంతులకు గురి చేయటం మంచి పద్ధతి కాదన్నారు. రైతులకు ఉపయోగపడే పొలాలను అన్యాయంగా లాక్కొని కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేయటం సరికాదన్నారు. కరేడు పంచాయతీలో మూడు పంటలు పండుతాయి అని వాటి మీద రైతులు ఆధారపడి ఉంటారని, చేతివృత్తిదారులు మత్స్యకారులు సైతం రోడ్డున పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనిని కూటమి ప్రభుత్వం పునరాలోచించి కరేడు ప్రాంతంలో ఇండో సోలార్ కంపెనీ ఏర్పాటు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వంను డిమాండ్ చేశారు. కరేడు గ్రామ రైతుల భూములకు జోలికి వస్తే సహించేది లేదని ఎంతటి తీవ్రతర ఉద్యమానికి అయినా మేము సిద్ధంగా ఉన్నామని కరేడు గ్రామ రైతుల ఉద్యమంతో పాటు మా పయనం ఉంటుందని అన్నారు. జులై రెండవ తేదీ సిపిఐ సిపిఐ అనుబంధ వామపక్ష పార్టీలను ఏకం చేసి కరేడు పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాలను సందర్శించడం జరుగుతుందని అనంతరం ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని కరేడు గ్రామ రైతుల కోసం పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.హనుమారెడ్డి, కె.వీరారెడ్డి, కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, కావలి నియోజకవర్గ కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దర్గాబాబు, ఏఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఇది హార్ట్ బ్రేకింగ్..

భారీ బడ్జెట్%౫% భారీ తారాగణంతో మోహన్ బాబు నిర్మించిన పీరియాడికల్ డ్రామా కన్నప్ప. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ వంటి స్టార్ హీరోస్ కీలకపాత్రలు పోషించడడంతో ముందు నుంచి మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ చిత్రాన్ని ఎప్పుడెప్పుడు చూద్దామా అని వేయి కళ్లతో ఎదురుచూశారు ఫ్యాన్స్. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వస్తుంది. మొదటి రోజు నుంచే భారీ వసూళ్లు రాబడుతూ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతుంది. తెలుగులో మ్యాట్నీ, సాయంత్రం షోస్ హౌస్ ఫుల్ బోర్డ్స్ కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా గురించి మంచు విష్ణు తన సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ చేశారు. కన్నప్ప సినిమా పైరసీకి గురవుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి సినిమాను నిర్మించామని.. ఎవరూ పైరసీని ప్రొత్సహించవద్దంటూ రిక్వెస్ట్ చేశారు."కన్నప్ప సినిమాపై పైరసీ దాడి జరిగింది. ఇప్పటికే 30వేలకు పైగా అక్రమ లింక్స్ తొలగించాము. ఇది చాలా బాధకరంగా ఉంది. పైరసీ అంటే దొంగతనం చేయడం.. ఇలాంటి చర్య దొంగతనంతో సమానం అవుతుంది. మన ఇంట్లో పిల్లలకు మనం దొంగతనం చేయమని మనం నేర్పించం.. ఇలా ఒక సినిమాను పైరసీలో చూడడం కూడా దొంగతనంతో సమానమే అవుతుంది. దయచేసి ఇలాంటి వాటిని అరికట్టండి. మా కన్నప్ప సినిమాను ఆదరించండి " అంటూ విష్ణు రాసుకొచ్చారు.ఇదిలా ఉంటే.. కన్నప్ప సినిమా మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.58 కోట్లు సాధించినట్లు సమాచారం. మొదటి రోజే పాజిటివ్ టాక్ సంపాదిచుకున్న ఈసినిమాకు రోజు రోజుకీ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. అలాగే ఇందులో ప్రభాస్, విష్ణు యాక్టింగ్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు సినీ విమర్శకులు.



## ఖాళీ కడుపుతో ఈ రెండు కలిపి తీసుకుంటే..



రోజును ఆరోగ్యంగా ప్రారంభించాలనుకునే వారు ఖర్జూరాలను పాలలో నానబెట్టి తీసుకోవడం ఒక మంచి పద్ధతి. ఇది శరీరానికి కావాల్సిన శక్తిని ఇవ్వడంతో పాటు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలిగిస్తుంది. ఖర్జూరాలు సహజ చక్కెరలతో పాటు ముఖ్యమైన ఖనిజాలుగా ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియంలను కలిగి ఉండటం వల్ల ఇవి ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి.ఐరన్ లోపానికి ఖర్జూరాలు

ఐరన్ తక్కువగా ఉండే వారికి ఖర్జూరాలు మంచి సహాయకారి. ఖాళీ కడుపుతో ఖర్జూరాలను తీసుకోవడం వల్ల రక్తహీనతను తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా రక్తహీనతతో బాధపడే మహిళలు దీని వల్ల మంచి ఫలితాలను పొందవచ్చు. పాలతో కలిపి తినడం వల్ల శక్తి మరింతగా పెరుగుతుంది. దీనిలోని ప్రొటీన్లు శరీర కండరాల ఆరోగ్యానికి తోడ్పడతాయి.

జీర్ణక్రియకు ఖర్జూరాలునానబెట్టిన ఖర్జూరాలు తక్కువ గాఢత ఉన్న చక్కెరలతో పాటు మంచి ఫైబర్ ను కూడా అందిస్తాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో కీలకంగా ఉంటుంది. ఉదయం ఖాళీ కడుపుతో తినడం వల్ల అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. దీనిలో ఉండే కరిగే ఫైబర్ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.రోగనిరోధక శక్తి పెంపు

ఖర్జూరాలలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరంలో హానికరమైన మూలకాలను తొలగించడంలో సహాయపడతాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో వ్యాధుల నుంచి రక్షణ కల్పించడంలో ముఖ్యమైనవి. పాలలో ఉండే ప్రొటీన్లు, కాల్షియం కూడా ఎముకల బలానికి తోడ్పడతాయి. ఈ రెండు కలిసినప్పుడు శక్తిని ఇచ్చే పవర్ కాంబినేషన్ గా మారుతాయి.

మధుమేహం ఉన్నవారు జాగ్రత్తఖర్జూరాల్లో సహజ చక్కెరలు ఉన్నా.. మధుమేహం ఉన్నవారు ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. వీరు తమ రోజువారీ షుగర్ లెవెల్స్ ను గమనిస్తూ పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలి. అలాగే పాలతో తీసుకునే ముందు లాక్టోస్ ఇంటోలరెన్స్ ఉన్నవారా అనే విషయం కూడా తెలుసుకోవాలి. ఎందుకంటే కొందరి వ్యక్తులకు పాలు జీర్ణ సమస్యలు కలిగించవచ్చు.

ఎలా తినాలి..?సాధారణంగా రాత్రిపూట 2 నుంచి 3 ఖర్జూరాలను నీటిలో లేదా పాలలో నానబెట్టి ఉంచి.. ఉదయం ఖాళీ కడుపుతో తినడం ఉత్తమం. అలాగే ఆ నీటిని కూడా తాగవచ్చు. ఇది శరీరానికి తక్షణ శక్తిని ఇచ్చి రోజంతా ఉత్తేజంగా ఉండేలా చేస్తుంది. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి మోతాదును నిర్ణయించుకోవడం అవసరం.

## వచ్చే వారం స్టాక్ మార్కెట్ ఎలా ఉండబోతుంది..



భారత స్టాక్ మార్కెట్ ఎప్పుడూ ఒకే విధంగా ఉండదు. ఒక రోజు సెన్సెక్స్, నిఫ్టీ ఆకాశాన్ని తాకుతాయి. మరో రోజు ఊహించని విధంగా కిందకు జారుతాయి. ఈ క్రమంలో జూన్ 30 నుంచి మొదలయ్యే వారంలో ఎలా ఉండబోతుంది. నిపుణులు ఏం చెబుతున్నారనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు గత కొన్ని నెలలుగా ప్రపంచ మార్కెట్లను గందరగోళంలోకి నెట్టాయి. కెనడా, మెక్సికో, చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25%, 10% సుంకాలు విధించినట్లు ట్రంప్ ప్రకటించడంతో గత వారాల్లో భారత మార్కెట్లు కూడా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అయితే, ఈ సుంకాలను 30 రోజుల పాటు వాయిదా వేసినట్లు ఇటీవల ప్రకటించడంతో మార్కెట్లలో తాత్కాలిక ఉపశమనం కనిపిస్తోంది.జనవరి 2025లో ప్రవేశపెట్టిన బడ్జెట్ మార్కెట్లపై గణనీయమైన ప్రభావం చూపింది. ఆర్థిక సర్వే ప్రకారం, 2025–26 ఆర్థిక సంవత్సరంలో భారత జీడీపీ 6.3–6.8% వృద్ధి సాధించవచ్చని అంచనా వేయడం మార్కెట్లలో ఆశావాదాన్ని పెంచింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) రెపో రేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన నేపథ్యంలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాలు ఈ వారం కూడా మరింత రాణించే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఈ వారం సూచీలు సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ, మధ్య ప్రాచ్యంలో ఇజ్రాయెల్–ఇరాన్ ఉద్రిక్తతలు, చమురు ధరల పెరుగుదల (బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ %వి%75.83 వద్ద ఉంది) మార్కెట్లలో అస్థిరతను కొనసాగించవచ్చని ఆక్షయ్ చించాల్కర్ వంటి విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ఈ వారం బ్యాంకింగ్, ఆటోమొబైల్, ఐటీ రంగాలు దృష్టిని ఆకర్షించే అవకాశం ఉంది. జనవరిలో కార్ల విక్రయాలు స్థిరమైన వృద్ధిని నమోదు చేయడంతో టాటా మోటార్స్, మారుతి సుజుకీ వంటి ఆటో కంపెనీల షేర్లు లాభాల్లో ఉండవచ్చు. ఇక బ్యాంకింగ్ రంగంలో కోటక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి సంస్థలు సానుకూల ట్రెండ్‌ను చూపించే అవకాశం ఉంది. ఎందుకంటే %=దీ×% రేట్ కట్ సూచనలు రుణ వృద్ధిని పెంచుతాయి.ఐటీ రంగంలో ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి కంపెనీలు గత వారం లాభాలతో ప్రారంభించాయి. ఈ జోరు కొనసాగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. జాగ్రత్తగా ఉండాల్సిన రంగాలు కూడా ఉన్నాయి. ఇజ్రాయెల్–ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా చమురు ధరలు పెరగడం వల్ల ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ సెక్టార్లలో అస్థిరత కనిపించవచ్చు. ఈ రంగాల్లో పెట్టుబడి పెట్టే ముందు మరింత విశ్లేషణ అవసరం.

## వరుణ్ చక్రవర్తి, అశ్విన్ ఏం చెప్పారంటే..?




విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇండియాన్ క్రికెట్‌లో బిగ్ స్టార్స్. కోహ్లీ అయితే ఫేస్ ఆఫ్ ది వరల్డ్ క్రికెట్‌గా కీర్తి ప్రతిష్టతలు అందుకున్నాడు. ఈ ఇద్దరు కూడా టీమిండియాకు కెప్టెన్లుగా వ్యవహరించారు. రోహిత్ శర్మ ప్రస్తుతం వన్డే జట్టుగా కెప్టెన్‌గా ఉన్నాడు. అతని కెప్టెన్సీలో టీమిండియా 2024లో టీ20 వరల్డ్ కప్, 2025లో ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గింది. ఇక కోహ్లీ కెప్టెన్సీలో కప్పులు రాకపోయినా.. భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే గొప్ప కెప్టెన్‌గా నిలిచాడు. అతని కెప్టెన్సీలో టీమిండియా టెస్టు క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా మారింది. అయితే.. ఈ ఇద్దరి కెప్టెన్సీ గురించి టీమిండియా స్పిన్నర్లు.. వరుణ్ చక్రవర్తి, రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడారు. అశ్విన్ ఇటీవలె అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అశ్విన్‌కు ఒక యూట్యూబ్ ఛానెల్ ఉంది. అందులో వరుణ్ చక్రవర్తిని ఇంటర్వ్యూ చేస్తూ కోహ్లీ, రోహిత్ కెప్టెన్సీల మధ్య తేడా ఏంటని అడిగాడు.అందుకు వరుణ్ సమాధానం ఇస్తూ.. విరాట్ కోహ్లీ ఒక నిజమైన లీడర్ అని ప్రశంసించాడు. కోహ్లీ జట్టు కోసం ఏం చేస్తాడో మనందరికీ తెలిసిందే. టీ20 వరల్డ్ కప్ 2022లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో షాహీన్ అఫ్రిదీ బౌలింగ్‌లో మన ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత.. కోహ్లీ అతని బౌలింగ్‌లో ముందుకొచ్చి భారీ సిక్స్ కొట్టాడు. అది చాలా ఇంపాక్ట్ చూపించింది. ఇక కెప్టెన్‌గా మనలో జోష్ నింపుతాడు. అతనితో మాట్లాడిన ప్రతీ సారి ఎంతో మోటివేషనల్‌గా అనిపిస్తుంది. ఇక రోహిత్ శర్మ విషయానికి వస్తే కాస్త ట్యాక్టికల్‌గా ఉంటాడని వరుణ్ తెలిపాడు. వరుణ్ అభిప్రాయాన్ని సమర్థిస్తూ.. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ మోటివేట్ చేస్తే.. ట్యాక్టికల్ అంటే ప్రణాళికల విషయంలో కోహ్లీ కంటే రోహిత్ కాస్త మెరుగ్గా ఉంటాడంటూ అశ్విన్ పేర్కొన్నాడు. అంటే ఏ బ్యాటర్‌కు ఏ బాల్ వేయాలి, ఎలాంటి ఫీల్డ్ సెట్ చేయాలనే విషయాలను రోహిత్ శర్మ బాగా గ్రహిస్తాడని అశ్విన్ అన్నాడు. మరోవైపు విరాట్ కోహ్లీ తన ఆటతో ప్రాక్టీస్‌తో ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తాడని పేర్కొన్నాడు. ఇద్దరు అద్భుతమైన కెప్టెన్లు అయినప్పటికీ.. విరాట్ కోహ్లీ ఆటగాళ్ల సామర్థ్యాన్ని ఎక్కువగా నమ్మితే.. రోహిత్ ప్రణాళికలు అద్భుతంగా వేస్తాడని ఇద్దరూ అంగీకరించారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..